RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

శుక్రవారం 02 జనవరి 2026 | quicktodaynews.com





## నేడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామసభ

**శివ్వంపేట, జనవరి 1(క్విక్ టు డే న్యూస్):**



శివ్వంపేట మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నేడు ఉదయం 10.30 గంటలకు గ్రామసభ నిర్వహించనున్నట్లు గ్రామ పంచాయతీ అధికారులు తెలిపారు. ఈ గ్రామసభకు గ్రామ పంచాయతీ సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ అధ్యక్షతన. గ్రామాభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామసభలో చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు, యువజన సభ్యులు, స్వయం సహాయక సంఘాల (SHG) సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామసభను విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా విద్యాశాఖాధికారులకు శుభాకాంక్షలు తెలిపిన ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**అనంతపురం, జనవరి 1,( క్విక్ టుడే న్యూస్):**

నూతన సంవత్సరం సందర్భంగా అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల విద్యాశాఖాధికారులకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురంలోని డీఈవో కార్యాలయంలో విద్యాశాఖాధికారి ప్రసాద్ బాబు, డీవైఈవో మల్లా రెడ్డిలను గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డెగావత్ రవీంద్రనాథ్, బూడిద నాగేంద్రలు పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు ఏపీటీఎఫ్, ఆపస్, ఎస్టీయూ, యూటీఎఫ్, బీటీఏ నాయకులు క్యాలెండర్లు, డైరీలు ఆవిష్కరింపజేశారు. శ్రీ సత్యసాయి జిల్లాలో విద్యాశాఖాధికారి క్రిష్టప్పచే ఎస్టీయూ నాయకులు కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

## కూర్చపల్లి గ్రామానికి మంచి నీటి భరోసా

**మాట నిలబెట్టుకున్న సర్పంచ్ బైగాని రాజు యాదవ్**

**జనగామ, జనవరి 01 (క్విక్ టుడే న్యూస్):**



2 ఏళ్ల నుంచి సర్పంచ్ లేకపోవడం, సరైన త్రాగునీటి సరఫరా లేక గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు పడిన కూర్చపల్లి గ్రామానికి ఇప్పుడు ఆశాజ్యోతి కనిపిస్తోంది. రెండు సంవత్సరాలుగా ఒక వాడ మొత్తానికి నల్లాలు లేక నీటి కొరతతో అల్లాడిన పరిస్థితుల్లో, గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన వ్యక్తి – ప్రస్తుత గ్రామ సర్పంచ్ బాయికానీ రాజు యాదవ్ 29వ రోజున తేదీన ప్రమాణ స్వీకారం వేసిన సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని ఆయన నిలబెట్టుకున్నారని గ్రామస్తులు ఏకగ్రీవంగా అభిప్రాయపడుతున్నారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత త్రాగునీటి సమస్యను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ గ్రామానికి మంచి నీటిని అందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని వారు చెబుతున్నారు. ప్రత్యేకంగా రెండు సంవత్సరాలుగా నల్లాలు లేక ఇబ్బందులు ఎదుర్కొన్న వాడలో నీటి సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టడం, తాత్కాలికంగా అయినా ప్రజలకు ఉపశమనం కలిగించే ఏర్పాట్లు చేయడం సర్పంచ్ యొక్క చొరవకు నిదర్శనంగా గ్రామస్తులు పేర్కొంటున్నారు. యువతకు అవకాశం ఇస్తే మాట నిలబెట్టుకుంటారని మరోసారి నిరూపితమైందని గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు. 'మాట ఇస్తే తప్పక నిలబెట్టుకుంటారు' అనే నమ్మకాన్ని బైజాని రాజు యాదవ్ కల్పించారని, కూర్చపల్లి అభివృద్ధి దిశగా ముందడుగు పడిందని గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇస్తుండగా, ప్రజలు కూడా ఆయనకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.

## హిందుపురం ఎస్బిఐ బ్యాంకు దోపిడీ కేసులో రెండవ ముద్దాయి అరెస్ట్

**రూ.5.5 కోట్ల విలువైన ఆభరణాల రికవరీ**

శ్రీ సత్యసాయి జిల్లా (హిందూపురం), జనవరి 1, (క్విక్ టుడే న్యూస్) :

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం సబ్ డివిజన్ పరిధిలోని తూముకుంట ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న SBI బ్యాంక్‌లో జరిగిన భారీ దోపిడీ కేసుకు సంబంధించిన రెండో ముద్దాయిని పోలీసులు అరెస్టు చేశారు . జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ గురువారం హిందూపురం అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 2025 జూలై నెలలో హిందూపురం రూరల్ ఇండస్ట్రియల్ ఏరియాలోని SBI బ్యాంక్‌లో జరిగిన దోపిడీపై ఫిర్యాదు అందడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో మొదటి ముద్దాయి అనిల్ కుమార్ పన్వార్‌ను ఆగస్టులోనే అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 2 కిలోల బంగారం, కారు, బైక్ స్వాధీనం చేసుకున్నారు.తాజాగా జిల్లా డీఐజీ ఆదేశాలతో ప్రత్యేక పోలీస్ టీములు ఏర్పాటు చేసి, రాజస్థాన్‌లో దాగి ఉన్న రెండవ ముద్దాయి ఇష్రార్ ఖాన్‌ను పీటీ వారెంట్ ద్వారా అరెస్ట్ చేసి 3.5 కిలోల బంగారం, ఒక హోండా సిటీ కారు , మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన నిందితులపై దేశంలోని పలు రాష్ట్రాల్లో సుమారు 14కు పైగా బ్యాంక్ దోపిడీ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో కూడా అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ పరిధిలో ఎస్బిఐ బ్యాంక్ దోపిడీ కేసులో జైలు శిక్ష అనుభవించి, విడుదలైన తర్వాత మళ్లీ నేరాలకు పాల్పడినట్లు

# బ్రహ్మనీయ అణిచివేతకు వ్యతిరేకంగా అణచివేత కోరలపై శౌర్యం చూపిన దళితుల రోజు జనవరి 1

## చరిత్ర పుస్తకాలలో రాయని యుద్ధం ఈ భీమ కోరేగావ్ యుద్ధం

**యుద్ధం జరిగింది రాజ్యం కోసం రాజ్యసంపద కోసం రాజా అధికారం కోసం కాదు దళితుల అస్తిత్వం కోసం ఆత్మగౌరవం కోసం ఇది మొదలయ్యింది మారాట సామ్రాజ్యంలోని కోరేగావ్ అనే గ్రామం అంటరాని వాళ్ళుగా అంటరాని అంటరాని వాళ్ళు అని నీళ్లను తాకనిచ్చే వాళ్ళు కాదు వాళ్లని మనుషులుగా కూడా చూడకుండా వాళ్ల అస్తిత్వాన్ని పీష్వా బ్రాహ్మణులు వాళ్ళ దళితులను కనీసం మనుషులుగా చూసేవాళ్ళు కాదు**

**నల్గొండ జిల్లా బ్యూరో జనవరి 1 (క్విక్ టుడే న్యూస్)**

1818 జనవరి 1న జరిగిన భీమా కోరేగావ్ యుద్ధం భారత చరిత్రలో ఒక కీలక ఘట్టం , ఇది మరాఠా సమక్ష యొక్క పీష్వా బలగాలపై బ్రిటిష్ ఈ ఇండియా కంపెనీకి ఒక ముఖ్యమైన విజయాన్ని అందించింది.

### యుద్ధం

కెప్టెన్ ఫ్రాన్సిస్ స్టంటాన్ నేత్రథ్యంలో బ్రిటి సైన్యంలో సుమారు 834 మంది సైనికులు ఉన్నారు, వీరిలో ఆ కాలంలో అంటరాని వారిగా పరిగణించబడిన 500 మంది మహర్ సైనికులు కూడా ఉన్నారు.

– బాజీరావు" నేతృత్యంలోనీ పీష్వా సైన్యంలో సుమారు 28,000 మంది సైనికులు ఉన్నారు.

– సంఖ్యాబలం తక్కువగా ఉన్నప్పటికీ, బ్రిటీష్ దళాలు తమ ఉన్నతమైన పూయాలు మరియు ఆయుధ బలంతో పీష్వా బలగాలని ఎదుర్కొని నిలబడ్డాయి. ఈ యుద్ధం దాదాపు 12 గంటలపాటు కొనసాగింది, చివరిగా బ్రిటీష్ వారు విజయం సాధించారు

### ప్రాముఖ్యత

ఈ విజయం కుల అణిచివేతకు వ్యతిరేకంగా జరిగిన ప్రతి ఘటనకు ప్రతికార పరిగణించబడింది, ఎందుకంటే మహారు సైనికులు, నిమ్న కులాల పట్ల దుర్వి విహారానికి పేరుగాంచిన పీష్వా బలగాలకు వ్యతిరేకంగా పోరాడారు. ప్రముఖ సంఘ సంస్కర్త మరియు భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 లో విజయ స్తంభాన్ని సందర్శించి, దళిత చరిత్రలో యుద్ధము యొక్క ప్రాముఖ్యతను సుస్తీర్ణం చేశారు. నేడు ఈ యుద్ధం ప్రతి సంవత్సరం దళిత ఆత్మ గౌరవాన్నికి మరియు కుల అనిచివేతకు వ్యతిరేకంగా జరిగిన ప్రతిఘటనకు ప్రతికగా జరుపుకుంటారు.



### వారసత్వం

1821 లో బ్రిటిష్ వారు నిర్మించిన విజయ స్తంభం ఈ యుద్ధంలో పోరాడిన సైనికులకు స్మారక చిహ్నంగా నిరుస్తుంది. ఈ యుద్ధం దళిత హక్కులు మరియు సాధికారతకు ఒక స్ఫూర్తి కేంద్రంగా మారింది. చాలామంది దీనిని బ్రహ్మనీయ అణిచివేతకు వ్యతిరేకంగా సాధించిన విజయంగా చూస్తారు. యుద్ధం యొక్క వారసత్వానికి రూపొందించడంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పాత గురించి లేదా ఆధునిక భారతదేశముపై భీమా కోరేగావ్ యుద్ధం యొక్క ప్రభావం గురించి అణిచివేత గురి అయినా దళితుల ఆస్తిత్వ కోసం ఆత్మ గౌరవం కోసం చేసిన యుద్ధం ప్రతి ఒక దళితులు తెలుసుకోవాల్సిన చరిత్ర

దళితులకు సైన్యం లేదు నడిపించే నాయకుడు లేదు అయినా 500 మంది కలిసి 28000 వేల పిశ్వ బ్రాహ్మణ లను ఓడించి చరిత్ర లో నిలించిన యుద్ధమే భీమా కోరేగావ్ యుద్ధం అణచివేత కోరలపై శౌర్యం చూపిన దళితుల రోజు చరిత్ర పుస్తకాలలో రాయని యుద్ధం ఈ భీమ కోరేగావ్ యుద్ధం జరిగింది రాజ్యం కోసం రాజ్యసంపద కోసం రాజా అధికారం కోసం కాదుఅణిచివేత గురి అయినా దళితుల ఆస్తిత్వ కోసం ఆత్మ గౌరవం కోసం చేసిన యుద్ధం ప్రతి ఒక దళితులు తెలుసుకోవాల్సిన చరిత్ర దళితులకు సైన్యం లేదు నడిపించే నాయకుడు లేదు అయినా 500 మంది కలిసి 28000 వేల పిశ్వ బ్రాహ్మణ లను ఓడించి చరిత్ర లో నిలించిన యుద్ధమే భీమా కోరేగావ్ యుద్ధం



**భారత రాజ్యాంగం వర్ధిల్లాలి**
**పెరికర కరణ్ జయరాజ్**
**మాదిగ ఉపకులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్**
**నల్గొండ జిల్లా జేఏసీ చైర్మన్**

# గూడూరు శ్రీ గురు పీఠంలో ఆంగ్ల నూతన సంవత్సర ప్రత్యేక పూజలు

**భక్తులకు అన్నదానం... నిర్వహించిన జిన్నారం జి.శివ కుమార్ గౌడ్ రమాదేవి దంపతులు**

**సుమారు 1800 మందికి పైగా అన్నదానం**

**శివ్వంపేట, జనవరి 1(క్విక్ టు డే న్యూస్):**



మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో ఉన్న శ్రీ దత్తాత్రేయ మహాస్వామి, షిరిడి సాయి దేవతామూర్తులకు ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా శ్రీ గురు పీఠం ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. శ్రీ దత్తాత్రేయ మహాస్వామికి, షిరిడి సాయి దేవతామూర్తులకు అభిషేకం, విష్ణు సహస్ర నామంతో అభిషేకం, అష్టోత్తర అర్చనలను శ్రీ గురు పీఠం ప్రధాన అర్చకులు శక్తి తివారి, ఆశిష్ తివారి ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. షోడోపచార పూజల ప్రారంభంలో ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపై గోత్రనామాలతో సంకల్పం చేసి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురు పరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లపై గోత్రనామాలతో షోడోపచార పూజలు ఆచరించి, కన్నుల పండుగగా హారతి సమర్పించి భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీ గురు పీఠానికి విచ్చేసిన భక్తులకు ట్రస్ట్ తరపున శ్రీ గురు పీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు, కొడకంచి సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 1800 మందికి పైగా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు పీఠం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, శ్రీ దత్తాత్రేయ మహాస్వామి అవతార ఉద్దేశం మానవ సమాజంలోని మలినాలను ప్రక్షాళన చేయడమేనని తెలిపారు. గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం దివ్య క్షేత్రాన్ని దర్శించి, నామస్మరణతో కరుణించే దత్తాత్రేయ మహాస్వామిని శ్రద్ధా భక్తులతో సేవిస్తే భక్తుల సమస్యలు తొలగి, కుటుంబాల్లో ఆరోగ్యం, ఆర్థిక సుస్థిరత నెలకొంటాయని పేర్కొన్నారు. అవకాశం దొరికిన వెంటనే భక్తులు శ్రీ గురు పీఠం దర్శించుకుని దేవతామూర్తుల ఆశీర్వాదాలు పొందాలని, ప్రతిరోజూ జరిగే నిత్య పూజలు, గురువారం జరిగే ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని తమ జీవితాల్లో కలిగిన శుభ అనుభవాలను ఇతర భక్తులతో పంచుకోవాలని కోరారు.



## ఎస్వీ మోడల్ హైస్కూల్ నందు ఆంగ్ల సంవత్సరం సెలబ్రేషన్స్

**మిర్యాలగూడ, జనవరి 01 (క్విక్ టుడే న్యూస్)**

పట్టణంలోని వాసవినగర్‌లో గల ఎస్.వి. మోడల్ హై స్కూల్ నందు, నూతన సంవత్సర వేడుకలు 'నో బ్యాగ్ డే' కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్, డైరెక్టర్ విశాలక్ష్మి కేక్ కట్ చేసి నూతన సంవత్సరాన్ని ఉత్సాహంగా ఆహ్వానించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, పాటలు, స్కిట్లు ప్రేక్షకులను అలరించాయి. అలాగే 'నో బ్యాగ్ డే' సందర్భంగా విద్యార్థులు పుస్తకాల భారం లేకుండా ఆనందంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. విద్యార్థులలో సృజనాత్మకత, ఆనందం, స్నేహభావం పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం చివర్లో విద్యార్థులకు కేక్, స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను విజయవంతంగా ముగించారు.



## ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**శ్రీ సత్యసాయి జిల్లా (ముదిగుబ్బ), జనవరి 1,(క్విక్ టుడే న్యూస్):**

ముదిగుబ్బలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో గురువారం ఆర్యవైశ్య సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగినట్లు ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు కృష్టం మహేష్ కుమార్ తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీ వాసవి మాత ఆశీస్సులతో క్యాలెండర్లను ఆవిష్కరించడం జరుగుతోందని తెలిపారు. వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులతో ప్రజలందరూ బాగుండాలని కోరుకుంటూ క్యాలెండర్ ను ఆవిష్కరించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రెసిడెంట్ హరినాథ్ గుప్తా , పొలిటికల్ చైర్మన్ డిష్ వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ , జనార్ధన, ఆనంద్ , రామయ్య, పుల్లయ్య , నాగరాజు, చంద్ర , మహిళా మండలి సభ్యులు సునీత, సంగీతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.